بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 20.06.2025 (Telugu)**

# యుద్ధాలలో ఉత్తమ ప్రణాళిక ఆచరణ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన. ఈరాన్ - ఇజ్రాయెల్ వివాద వలన దుఆలకు పిలుపు

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20.06.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రే) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ ○ اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ ○ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ ○ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

మక్కా విజయ యుద్ధ ప్రస్తావన జరుగుతుండెను. ఇందుకు బయలు దేరే కంటే ముందటి ప్రస్తావన ఇట్లు లభిస్తుంది. ఒక అనుచరుడు అమాయకత్వంలో ఈ ప్రయాణం గురించి మక్కా వారికి సమాచారం ఇవ్వాలని ప్రయత్నించెను. కానీ అల్లాహ్ తఆలా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయం తెలిపెను. ఈ విధంగా ఈ ప్రణాళిక గురించి ఎలాంటి సమాచారం అవిశ్వాసులకు తెలియ లేదు. దీని వివరాలు ఇట్లు గలవు. మక్కాకు బయలు దేరు సన్నాహాలు మదీనాలో మొదలైనప్పుడు ఒక గ్రామీణ అనుచరుడు హాతిబ్ బిన్ అబీ బల్తఅ ఖురైష్ పేరున ఒక ఉత్తరం వ్రాసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ వైపు బయలు దేరు కార్యక్రమాన్ని రచించారని సమాచారం అందించుటకు ప్రయత్నించెను. వారు (రజి) ఈ ఉత్తరాన్ని రహస్యంగా మక్కా వారికి అందించుటకు ఒక మహిళకు అందించిరి. ఆ మహిళ ఈ ఉత్తరాన్ని తమ తల జెడలో పెట్టుకొని, ప్రధాన రహదాని వదిలిపెట్టి మక్కా వైపు బయలు దేరెంది. ఈ ఉత్తరం గురించి అల్లాహ్ తఆలా వారి సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారం అందించెను. వారు స.అ.స. హజ్రత్ అలీ (రజి)ను పిలిపించి మరో అనుచరునితో వారి (రజి)ను ఆ ఉత్తరం తిరిగి తీసుకొని రావడానికి పంపించిరి. ఈ అనుచరులు వెళ్ళి ఆ మహిళ వద్దకు చేరుకొని, ఉత్తరం ఇవ్వాలని అడిగిరి. మొదట్లో ఆ మహిళ నిరాకరించింది. కానీ గట్టిగా ప్రశ్నించడంతో ఆమె ఆ ఉత్తరాన్ని తీసిచ్చింది. హజ్రత్ అలీ (రజి) మొదలగు అనుచరులు ఆ మహిళను తీసుకొని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్ల వద్దకు వచ్చిరి. హజ్రత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ (రజి) ఇట్లు వేడుకొనిరి. నేను తిరుగుబాటుదారున్ని కాదు. మక్కా వారిపై ఏదో ఒక ఉపకారం చేయాలని భావించితిని. ఫలితంగా నా ఆస్తి, భార్య, పిల్లలు సురక్షితంగా ఉండాలని మాత్రమే నేను ఆశించాను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతడు నిజమే చెప్పాడు. కావున మీరు ఇతని గురించి ఏమియును చెడుగా మాట్లాడకండి. అనంతరం వారు స.అ.స. హజ్రత్ ఉమర్ (రజి)తో ఇట్లడిగిరి. ఇతడు బదర్ యుద్ధంలో పాల్గొనలేదా? ఈ విషయాన్ని విని హజ్రత్ ఉమర్ (రజి) కండ్ల నుండి కన్నీరు ప్రవహించెను. వారు (రజి) ఇట్లు వేడుకొనిరి. అల్లాహ్, అతని ప్రవక్తకే అసలు విషయం తెలుసు.

అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం మొదలు పెట్టిరి. వారు స.అ.స. ముహాజిర్లు (వలసదారులు), అన్సార్ మరియు ఇతర అరబ్బులతో కలిసి బయలు దేరిరి. అప్పటికే రమజాన్ మాసంలోని పది రోజులు గడిచి యుండెను. ముస్నద్ అహ్మద్ కథనం ప్రకారం వారు సల్లల్లాహు అలైహి వసల్లం రమజాన్ రండవ తేదీన మదీనా నుండి బయలు దేరిరి. షారిహ్ బుఖారి అల్లామా ఇబ్నె హజర్ కూడా రమజాన్ రెండవ తేదీకే ప్రాధాన్యతనిచ్చిరి.

మదీనా నుండి బయలు దేరినప్పుడు ఈ ప్రయాణంలో సుమారు నాలుగు వేల నాలుగు వందల వీరులు పాల్గొనిరి. మార్గమధ్యలో ఈ సంఖ్య పెరుగుతు పోయింది. కొన్ని పుస్తకాలలో ఈ సైన్యపు సంఖ్య పన్నెండు వెల వరకు కూడా ప్రస్తావించబడెను. కానీ అధికంగా ఈ సంఖ్య పది వేలు ప్రస్తావించ బడెను. ఇదే సంఖ్య ఎక్కువ సముచితమని తెలుస్తుంది.

ఈ ప్రయాణంలో వారి స.అ.స. పవిత్ర సతీమణుల నుండి హజ్రత్ ఉమ్మె సల్మ (రజి) పాల్గొనిరి. మరికొన్ని కథనాల ప్రకారం హజ్రత్ మైమూన (రజి) కూడా వారి స.అ.స. వెంట ఉండిరి. ఇంకొన్ని కథనాల ప్రకారం రాకుమారి హజ్రత్ ఫాతిమా (రజి) కూడా వారి స.అ.స. వెంట ఉండిరి. ఈ ప్రయాణం రమజాన్ నెలలో జరిగెను. ప్రయాణ ఆరంభంలో కొన్ని రోజుల వరకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాసాలుండిరి. తర్వాత వారు స.అ.స. ఉపవాసాలుండలేదు. మిగతా అనుచరులు కూడా ఉపావాసాలుండకూడదని వారు స.అ.స. చెప్పిరి.

ఈ ప్రయాణంలో పశువుల పట్ల సానుభూతి చూపిన ఒక సంఘటన ప్రస్తావన ఇట్లు లభిస్తుంది. మార్గమధ్యలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆడ కుక్కను చూసిరి. దాని పిల్లలు దాని పాలు త్రాగుతుండెను. సైన్యంలోని ఎవరో ఒకరు ఆ కుక్కకు లేదా ఆ కుక్క పిల్లలకు నష్టం కలిగించకూడదని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరుణ్ని ఆ కుక్క ముందట రక్షణ కొరకు నిలబెట్టిరి.

గూఢచారులను పట్టుకొనుటకు అశ్వరోహణుల ఒక బృందాన్ని వారు స.అ.స ముందటికి పంపిరి. బనూహవాజిన్ యొక్క ఒక గూఢచారిని ఈ బృందం బంధించి పట్టుకొచ్చెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతణ్ణి ప్రశ్నించడంతో మీతో పోరాడుటకు హవాజిన్ సైనికులు గుమికూడుతున్నారని అతడు బదులిచ్చెను. మాకు అల్లాహ్ సరిపోతాడని, అతడే ఉత్తమ సహాయకుడని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను వారు స.అ.స. ఇట్లు ఆదేశించిరి. ముందుకు వెళ్ళి ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఉండుటకు ఈ గూఢచారిని బంధించి ఉంచండి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలను తెగలలో విభజించి వారిని సైన్య రూపంలో నిలబెట్టిరి. ప్రతి తెగలోని సైన్యంపై వారిలో నుండే ఒకరిని నియమించిరి. అన్సార్‌ను వంశాల పరంగా 12 సైన్యములలో విభజించిరి. ఆరు సైన్యాలను ఔస్ నుండి ఆరు సైన్యాలను ఖజ్రజ్ నుండి నియమించిరి. ముహాజిర్ల (వలసదారుల) మూడు పతాకాలు హజ్రత్ అలీ బిన్ అబీ తాలిబ్ (రజి), హజ్రత్ జుబైర్ బనిల్ అవ్వామ్ (రజి) మరియు హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) వద్ద ఉండెను.

ఇదే ప్రయాణంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన మరియు స్థన్య సోదరుడు హజ్రత్ అబూసుఫ్యాన్ బిన్ హారిస్ మరియు వారి కుమారులు జాఫర్, అబ్దుల్లాహ్ బిన్ అబీ ఉమయ్యా బిన్ ముఘీరహ్ విశ్వాసం ప్రకటించినట్లు ప్రస్తావన లభిస్తుంది.

వీరు ఇస్లాంకు బద్ధ శత్రువులగా ఉండిరి. అందుకే వారి స.అ.స. ముందుకు రావడానికి వారు (రజి) భయపడిరి. విశ్వాసుల తల్లి హజ్రత్ ఉమ్మె సల్మ అబ్దుల్లాహ్ బిన్ ఉమయ్యకు సోదరి అవుతారు. ఆమె వారి స.అ.స.తో ఇట్లు వేడుకొనిరి. మీ స.అ.స. చిన్నాన అబూసుఫ్యాన్, పుప్పమ్మ వరుస సోదరుడు అబ్దుల్లాహ్ మీ స.అ.స.తో భేటి అగుటను ఆశిస్తున్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వారితో కలవాల్సిన అవసరం నాకు లేదు. నేను వారితో భేటి కావాలని కోరుకోవడం లేదు. నా చిన్నాన సోదరుడు నన్ను అవమానించాడు. వీరు కవి అయినందున వారి స.అ.స.ను అవమాన పరిచేవారు. అబ్దుల్లాహ్ అయితే మక్కాలోనే ఎన్నో హింసలకు పాల్పడ్డాడు. ఈ విషయం అబూసుఫ్యాన్ బిన్ హారిస్‌కు తెలియగా వారు తీవ్ర భావోద్వేగాలకు లోనై ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో రాజీ పడనిచో, భేటి అగుటకు అనుమతి ఇవ్వనిచో నేను నా కుమారుణ్ణి తీసుకొని ఎడారి వైపు వెలుతాను. తుదకు ఆకలి, దాహంతో చనిపోతాను. ఈ విషయం పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు వారి స.అ.స. హృదయం మెత్తపడెను. కావున వారు స.అ.స. ఆ ఇద్దరిని పిలిపించుకొని వారిని భేటితో సత్కరించిరి.

హజ్రత్ అబూసుఫ్యాన్ బిన్ హారిస్ (రజి) హిజ్రీ 15 లేదా 20వ సం॥లో మృతి చెందారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు వారి (రజి) అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబీ ఉమయ్య బిన్ ముఘీరహ్ (రజి) పేరు హుజైఫ ఉండెను. వారు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుప్పమ్మ ఆతిక కుమారులు. వారు (రజి) విశ్వాసుల తల్లి హజ్రత్ ఉమ్మె సల్మ (రజి) సోదరులు. వారు (రజి) ఇస్లాం స్వీకరించిన తర్వాత గొప్ప వీరత్వంతో హునైన్ యుద్ధంలో పాల్గొనిరి. తాయిఫ్ యుద్ధంలో ఒక బాణం తగిలినందున అమరులైరి.

ఈ యుద్ధంలో హజ్రత్ అబ్బాస్ (రజి) ఇస్లామీ సైన్యంలో పాల్గొన్న విషయం గురించి ఇట్లు వ్రాయబడెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి మక్కాకు ప్రయాణం మొదలు పెట్టినప్పుడు హజ్రత్ అబ్బాస్ (రజి) మదీనా వైపు వలస వెళ్లు ఉద్దేశంతో ప్రయాణం మొదలు పెట్టిరి. హజ్రత్ అబ్బాస్ (రజి) జుహ్ఫలో చేరుకున్నప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయినారు. వారు (రజి) తమ సామాగ్రిని మదీనాకు పంపి తాము స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి మక్కా వైపు బయలు దేరిరి. వారు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చిన్నాన అవుతారు. వయసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంటే రెండు మూడు సంవత్సరాలు పెద్దగా ఉండిరి.  తమ కుమారుడు ఫజ్ల్ బిన్ అబ్బాస్ వలన వారు అబుల్ ఫజ్ల్ అను మారు పేరుతో పిలువబడేవారు. హజ్రత్ అబూతాలిబ్ తర్వాత సఖాయా అనగా హాజీలకు త్రాగు నీరు అందించు బాధ్యత వీరి (రజి)నకు అప్పగించబడెను. వీరు (రజి) హునైన్ యుద్ధంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట స్థిరత్వంతో నిలబడిరి. హిజ్రీ 32 లేదా 33వ సం॥లో వీరు (రజి) మృది చెందిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ప్రణాళిక ఆచరణ, దుఆల కారణంగా ఎంత పెద్ద మహిమ వెలవడిందనగా మదీనా నుండి బయలు దేరిన పది వేల సైన్యం సుమారు నాలుగు వందల మైళ్ళ దూరం ప్రయాణించి మక్కాకు సమీపంలో ఐదు మైళ్ళ దూరాన గుడారం వేసుకున్నను

మక్కా ప్రజలకు దీని గురించి ఎలాంటి వార్త అందలేదు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇషా సమయాన మక్కా నుండి ఐదు మైళ్ల దూరాన ముర్రుజ్జుహ్‌రాన్‌లో విడిది చేసిరి. అనుచరులను ఆదేశించినందున పది వేల పొయ్యిలు రాజేయబడెను. సైన్యాన్ని పర్యవేక్షించుటకు హ్రజత్ ఉమర్ (రజి)ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిరి.

హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. అరబ్ చరిత్రలో అహ్‌జాబ్ యుద్ధ సందర్భంన తప్ప అరబ్‌లో ఇంత పెద్ద సైన్యం ఎన్నడు సిద్ధం కాలేదు. అహ్‌జాబ్‌లో పది పన్నెండు వేల మంది ఉండిరి. అనగా అరబ్ చరిత్రలో ఇంత పెద్ద సైన్యం సిద్ధమగుట ఇది రెండవ సారి. కానీ మదీనా నుండి ఇంత సైన్యం బయలు దేరినను ఎవరికి దీని సమాచారం అందలేదు. అల్లాహ్ తఆలా మహిమాన్వితంగా అద్భుతాన్ని ప్రదర్శిస్తు ఇట్లనెను. నేను నా కోట డప్పును మోగిస్తున్నాను. వారి కోట డప్పును ధ్వంసం చేస్తున్నాను. వాస్తవానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయలు దేరినప్పుడు ఇట్లనిరి. ఓ నా అల్లాహ్! నువ్వు మక్కా ప్రజల చెవులను చెవిటివిగా, వారి గూఢచారులను అంధులుగా చేయుమని నేను దుఆ చేస్తున్నాను. వారు మమ్ములను చూడకూడదు, వారి చెవుల వరకు మా విషయం అందకూడదు.

మదీనాలో వందలాది మంది దాంబికులుండిరి. కానీ పది వేల మందితో కూడిన సైన్యం బయలు దేరినను మక్కా ప్రజలకు ఎలాంటి సమాచారం అందలేదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాపై దాడి చేస్తారని మక్కా ప్రజలు భయాందోళనకు గురవుతుండిరి. కానీ ఇంత పెద్ద సైన్యాన్ని తీసుకొని వారి సమీపానికి చేరుకున్నారని వారు ఊహించకోలేదు. ప్రమాదం పొంచి ఉన్నదని మక్కా వారు రాత్రి పూట పెట్రోలింగ్ (రక్షణ ఉద్ధేశంతో తిరుగుట) చేసేవారు. వారింత పెద్ద సంఖ్యలో పొయ్యిలను చూసినప్పుడు అంచనాలు వేయసాగిరి. ఆ పొయ్యిలు అబూసుఫ్యాన్ మరియు అతని సహచరులను భయాందోళనకు గురి చేసెను. వారింకా ఇలా మాట్లాడుతుండగానే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గూఢచారులు వారిని బంధించి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో ప్రవేశపెట్టుటకు తీసుకొని వెళ్ళిరి.

దీని వివరాలింకా చాలా ఉన్నాయి. అవి తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

దుఆల వైపు సూచిస్తు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

నేను ఎల్లప్పుడు దుఆల వైపు దృష్టి సారించండని చెప్తు ఉంటాను. పీడనాల నుండి ప్రపంచాన్ని అల్లాహ్ తఆలా రక్షించుగాక! పైన, క్రింద జరుగుతున్న పరిస్థితిని అల్లాహ్ తఆలా చక్కదిద్దు గాక! ఈ స్థితి ఇంకా మెరుగుపడు గాక! మరింత వినాశనం కాకుండా ఉండుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -